సీసీ రోడ్లకు శంకుస్థాపన

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత

సైదాబాద్, జూలై 9 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో గవర్నమెంట్ ప్రెస్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా కాలనీల్లో, బస్తీల్లో కొత్త రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు చేస్తున్నామని, వాటి పనులను త్వరలోనే మొదలు పెడుతామని, పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కాలనీ సంక్షేమ కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, నవీన్‌కుమార్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల ఏకరువు

ఉప్పల్, జూలై 9 : చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఎల్బీ నగర్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్ మంగళవారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. ఈ మేరకు కార్పొరేటర్ బన్నాల పలు అంశాలను, సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. పిస్తా హౌజ్ చౌరస్తాలో నిరుపయోగంగా ఉన్న పార్కు గోడను కుదించి, రోడ్డును విస్తరించాలని కోరారు. విసాసత్ ఎంక్లేవ్ కల్వర్టు పనులను సత్వరం ప్రారంభించే విధంగా చూడాలన్నారు.

క్రీడా మైదానాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హాకీ డెవలప్‌మెంట్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జూలై 9 : నియోజకవర్గంలో క్రీడా మైదానాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. వనస్థలిపురంలోని స్కేటింగ్ మైదానంలో నిర్వహించిన ఇన్‌లైన్ హాకీ డెవలప్‌మెంట్ క్యాంపు ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తాము ఏర్పాటు చేయించిన స్కేటింగ్ మైదానం ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. వనస్థలిపురం ఫేజ్4, నాగార్జున్ స్కూల్ పక్కన, డీపీఎస్ స్కూల్ పక్కన, ఛత్రపతి శివాజీ గ్రౌండ్, గాయత్రీ భవన్ మైదానర్, ఎస్కేడినగ్ మైదానాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. యువతకు క్రీడా సౌకర్యాలు కల్పిస్తే ఉత్తమంగా రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం ప్రపంచ స్కేటింగ్ ఇండియా టీంకు ఎంపికైన టంగుటూరి నందిత, కావ్య, తేజస్విని, మోహిత్ ప్రణవ్, కొంత శ్రీపత్, సాయిచంద్రలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజగోపాల్, కార్యదర్శి రామకృష్ణ, అర్జున అవార్డు గ్రహీత అనూప్, జాతీయ కోచ్ సత్యం, వనస్థలిపురం మైదానం కోచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వారాహి దేవీ నవరాత్రులు

ఆర్కేపురం, జూలై 9 : ఆర్కేపురం డివిజన్‌లోని కుర్తాళం పీఠ శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వారాహి దేవి నవరాత్రుల ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. మంగళవారం శ్రీ సౌందర్యలహరి పారాయణం నిర్వహించారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్, విఠల్‌శర్మ, సాయికుమార్‌శర్మ, అరుణ, హేమ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

శ్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు

మన్సూరాబాద్, జూలై 9: శ్మశాన వాటికలను అభివృద్ధి చేసి అంత్యక్రియలు చేసేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి వీరభద్రనగర్‌కాలనీలోని ఎస్సీ శ్మశాన వాటికలో రూ. 1.60 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్మశాన వాటిక ప్రాంగణంలో స్నానపు గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటానన్నారు. శ్మశాన వాటిక ప్రహరీ చుట్టూ మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తామన్నారు. ఎస్సీ శ్మశాన వాటిక సంఘం సభ్యులు సీహెచ్ బాబు రావు, ఎర్ర రామస్వామి, పారంద అంజయ్య, హరిబాబు, పారంద రమేశ్, ఎర్ర శ్రీరాములు, రవీందర్, సుధాకర్, పారంద సాయి, బట్టీల కుమార్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

సరుకులు అందజేస్తున్న మేయర్ చిగిరింత పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

బడంగ్‌పేట, జూలై 9: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి నిత్యావసర సరుకులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లతో కలిసి మంగళవారం అందజేశారు. సబ్బులు, నూనె, దుస్తులు అందజేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వారికి ఎలాంటి సమస్య వచ్చినా సమన్వయంతో నిర్ణయాలు తీసుకుంటామన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అంతర్జాతీయ మేయర్ సదస్సుకు హాజరై బడంగ్‌పేట అభివృద్ధి గురించి తెలియజేసినందుకు కార్పొరేటర్లు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం బోనాల ఉత్సవాలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. బోనాల సందర్భంగా దేవాలయాల దగ్గర శానిటేషన్, లైటింగ్,తాగు నీటి సమస్య తదితర వాటి ఏర్పాట్ల గురించి చర్చించారు. కమిషనర్ రఘుకుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీపై ఎమ్మెల్యే ఆరా

అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సైదాబాద్, జూలై 9 : మలక్‌పేట నియోజకవర్గం పరిధిలోని సైదాబాద్, చార్మినార్, హిమాయత్ నగర్ మండలాల పాఠశాల విద్యాశాఖ అధికారులతో దారుస్సలాంలో ఎమ్మెల్యే అహ్మద్ బలాల మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం, స్టడీ మెటీరియల్స్ పంపిణీపై ఆరా తీసి, జోన్ల వారీగా పంపిణీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నోట్ బుక్స్ పంపిణీలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఎంతమంది డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించాలని వారి వివరాలను తెలుసుకొని నిరంతరం ఈ ప్రక్రియను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, సైదాబాద్, చార్మినార్, హిమాయత్‌నగర్ జోన్ల విద్యాశాఖ అధికారులు రాధాకృష్ణ, నెహ్రూబాబు, విజయలక్ష్మి, డిప్యూటీ ఐవోఎస్‌లు వరప్రసాద్, అస్రఫ్ ఫాతిమా, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తా

ఆర్థిక సహాయం అందజేస్తున్న పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గుప్త

మన్సూరాబాద్, జూలై 9: ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త తెలిపారు. నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగోల్‌లో నూతనంగా నిర్మిస్తున్న మహంకాళి, పోచమ్మ దేవాలయాల అభివృద్ధి కోసం రూ. 1 లక్ష ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ సంస్థ ద్వారా 25 సంవత్సరాలుగా నిరు పేద కుటుంబాల్లో జరుగుతున్న వివాహాలకు, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. నాగోల్‌లో త్వరలో జరగబోయే బోనాల ఉత్సవాలను ప్రజల ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. అమ్మ వారి దయ వలన ఈ సంవత్సరం వర్షాభావం పెరిగి రైతులు సుభిక్షంగా ఉంటారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కన్నా గౌడ్, మహేందర్‌గౌడ్, గణేశ్ పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రాల్లో ఆయాలను నియమిస్తాం

సీడీపీవో షబానా

కందుకూరు, జూలై : అంగన్ వాడీ కేంద్రాల్లో ఆయాలను నియమిస్తామని మహేశ్వరం డివిజన్ సీడీపీవో షబానా తెలిపారు. సోమవారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'అంగన్ వాడీ టీచరే ఆయాగా' అనే కథనానికి స్పందించిన ఆమె నమస్తే తెలంగాణ విలేకరితో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించామని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో వాయిదా పడిందని తిరిగి నోటిఫికేషన జారీ చేసి ఏయే గ్రామాల్లో ఏ కేటగిరికి కేటాయించాలని నిర్ణయం తీసుకున్న వెంటనే పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. ఆయాలను నియమించడంలో జాప్యం లేదని వివరించారు. చిన్నారుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తామని తెలిపారు.

జగన్నాథస్వామి రథోత్సవం

చంపాపేట, జూలై 9: జగన్నాథ స్వామి రథోత్సవంలో భాగంగా చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న జగనాథస్వామి రథోత్సవాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం శ్రీనివాస శర్మ, ఆలయ పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయంలో అధిక సంఖ్యలో బారులు తీరారు అనంతరం త్రిదండి శ్రీ భక్త సౌరభ్ నారాయణ్ మహారాజ్ ఆధ్వర్యంలో సుప్రభాత సేవలు, స్వామి వారికి ఆరాధన, హారతి, మంత్ర పుష్పం సమర్పణలు చేసి ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారి రథాన్ని పలు కాలనీ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బబ్బూరి ఆనంద్‌గౌడ్, బిల్లకంటి కిరణ్‌కుమార్, చాతిరి మధుసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

సీసీ రోడ్డును పరిశీలించి స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్దుల్లా బలాల

మలక్‌పేట, జూలై 9: సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. పాత మలక్‌పేట డివిజన్ ప్రిన్స్ బాడిగార్డ్ లేన్‌లో నిర్మించిన వీడీసీసీ రోడ్డును మంగళవారం ఆయన పరిశీలించారు. రోడ్డు నిర్మాణం నాణ్యతపై స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతగా నిర్మించుకోవటంలో ప్రజలు, స్థానికులు భాగస్వాములవ్వాలని సూచించారు. ప్రజాధనంతో చేపడుతున్న నిర్మాణాలు పది కాలాలపాటు మన్నిక వచ్చేలా నాణ్యతగా నిర్మించాలని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. నిధులిచ్చే బాధ్యత తనదని, వాటిని సద్వినియోగపరుచుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. పాత మలక్‌పేట డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ కాలనీవాసులు పాల్గొన్నారు.

ఏబీవీపీ జెండా ఆవిష్కరణ

కందుకూరు, జులై 9 : ఏబీవీపీ అతి పెద్ద విద్యార్థి సంస్థగా ఎదిగి ప్రపంచానికి దిక్సూచిగా నిలిచినట్లు జిల్లా కన్వీనర్ అనే గౌని సాయికిరణ్ తెలిపారు. ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీశైలం, హైదరాబాదు, జాతీయ రహదారిపై జెం డాను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఢిల్లీ భాను ప్రసాద్,సో షల్ మీడియా కన్వీనరు మణికుమార్, అనిల్ కుమార్, రాహుల్, రాజేశ్, విష్ణు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

మహిళలకు అండగా ఉంటా

ఉప్పల్, జూలై 9: మహిళలకు అండగా ఉంటూ, తనవంతు తోడ్పాటు అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ మండల పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై చెక్కులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని 141 చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి కుటుంబపెద్దగా ముందుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రజలకు విద్య, వైద్యం అందించడానికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. కాలనీవాసుల అవసరాలు గుర్తించి, పనులు చేపడుతున్నామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూనే తులం బంగారం అందించాలని సూచించారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

యశోద ఎన్‌క్లేవ్‌లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, జూలై 9 : పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. మంగళవారం డివిజన్‌లోని యశోద ఎన్‌క్లేవ్‌లో హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 75వ వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాలంటే మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. డివిజన్‌లోని ప్రతి కాలనీలో ఇంటి ముందు బాధ్యతగా మొక్కలు నాటి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దీంతో భవిష్యత్ తరాలకు నీటి కొరత ఉండదని వివరించారు. దీన్ని ఒక సమాజ సేవగా భావించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హార్టికల్చర్ విభాగం సర్కిల్ మేనేజర్ మేధా, సూపర్‌వైజర్ రాజేశ్, నాయకులు గంగని శ్రీను, వస్పరి వెంకటేశ్, యశోద ఎన్‌క్లేవ్ సంక్షేమ సంఘం సభ్యులు సిద్ధి వినాయక, శంకరాచారి, రాములు, సలార్, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణపై అవగాహన ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చంపాపేట, జూలై 9: వర్షాలు కురియాలి, పల్లె సీమల్లో పంటలు మెండుగా పండాలి మానవాళి మనుఏగడ మంచిగా సాగాలని కోరుకుంటున్న ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వనసంరక్షణకు పాటుపడాలని చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ లోటస్ ల్యాఫ్ స్కూల్ విద్యార్థులు స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులతో వీధుల వెంట తిరుగుతూ... ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీలో పాఠశాల చైర్మన్ కడారి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శేషుఫణి, మేనేజర్ నందికొండ రవీంద్రారెడ్డి, కోఆర్డినేటర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా గోర్తి ఈశ్వర్ ట్రస్ట్

విద్యార్థులకు నగదును అందజేసి అభినందిస్తున్న గోర్తి ట్రస్ట్ ఫౌండర్ ఉషాబాలా

చంపాపేట, జూలై 9: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన చంపాపేటలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులను గోర్తి ఈశ్వర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో గోర్తి ఈశ్వర్ ట్రస్ట్ వ్యవస్థాపక ఫౌండర్ ఉషాబాలా పాల్గొని ఒకటో తరగతి ఫలితాల్లో ఉత్తమ గ్రేడ్లు సాధించిన నుష్రీత్ అలీ ఖాన్ మహ్మద్‌కు రూ. 10 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదును అందిస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇలా ప్రతి ఏటా విద్యార్థులకు తమ ట్రస్ట్ అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు శ్రీనాథ్‌రెడ్డి, మహేశ్, శ్రీకాంత్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం విజయ, ఉపాధ్యాబృందం పాల్గొన్నారు.

ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ అరుణరవీందర్ రెడ్డి

సైదాబాద్, జూలై 9 : బల్కంపేట శ్రీ రేణుకా-ఎల్లమ్మ కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని సైదాబాద్ ప్రధాన రహదారి చాపల మార్కెట్‌లో సైదాబాద్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు కాటేకర్ సుభాశ్, దినేశ్ గౌలికర్, ధర్మేందర్ సింగ్, అవినాశ్, మల్లేశ్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమానికి సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి సురేందర్ రెడ్డి, యువ మోర్చా నాయకులు రమణ సింగ్,రాజేశ్, బండారి నవీన్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఘటాన్ని ఊరేగింపు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థి తండ్రి అర్థనగ్న ప్రదర్శన

మన్సూరాబాద్, జూలై 9: టీసీ, బోనఫైడ్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా సంవత్సరాలుగా వేధిస్తున్న నాగోల్, బండ్లగూడ, కృష్ణనగర్‌లోని అక్షర టెక్నో స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థి తండ్రి పాఠశాల ఎదుట అర్థనగ్నంగా నిరసనకు దిగాడు. బాధితుడి కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్, తట్టిఅన్నారం, జీవీఆర్ కాలనీకి చెందిన ఆనం ధర్మారెడ్డి తన ఇద్దరు పిల్లలను బండ్లగూడ, కృష్ణనగర్‌లోని అక్షర టెక్నో స్కూల్లో చదివించాడు. స్కూల్‌లో 4, 2వ తరగతి చదువుతున్న తన కుమారులను 2015లో వేరే స్కూల్‌కు మార్చాడు. టీసీ, బోనఫైడ్ కావాలంటే రూ. 20 వేలు కడితేనే ఇస్తామంటూ అక్షర స్కూల్ తేల్చి చెప్పారు. డబ్బులు చెల్లించలేనని స్కూల్ యాజమాన్యానికి గోడును వెల్లబోసుకున్నప్పటికి వా రు కనికరించలేదు. మంగళవారం ఉదయం అక్షర టెక్నో స్కూ ల్ ఎదురుగా అర్థనగ్నంగా బైటాయించి నిరసన తెలిపాడు.

జర్మనీలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

సుల్తాన్‌బజార్, జూలై 9 : జర్మనీలో ఉద్యోగాల భర్తీ కోసం బీఎస్సీ, జీఎన్ఎం నర్సుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్. మైత్రిప్రియ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. టామ్‌కామ్, ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ ఆఫ్ జర్మనీ ప్రభుత్వ భాగస్వామ్యంతో జర్మనీ భాషా శిక్షణలో ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ కింద జర్మనీలో నర్సుల ఉద్యోగాల భర్తీ కోసం ఈ నెల 9 నుంచి 17 వరకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అభ్యర్థుల వయస్సు 21 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉండి, తెలంగాణలో గుర్తింపు పొందిన కళాశాల నుంచి నర్సింగ్, ఐసీయూ, జెరియాట్రిక్, ఆర్థోపెడిక్, సైక్రి యాట్రిక్, కార్డియాలజీ , నియోనాటల్, సర్జికల్ వార్డులలో 1 నుంచి 3 సంవత్సరాల ప్రొఫెషనల్, క్లినికల్‌లలో పని చేసిన అనుభవం ఉండాలని అన్నా రు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థు లు బీ1 భాషా శిక్షణను భారతదేశంలో పూర్తి చేసిన అనంతరం జర్మనీలో నర్సిం గ్ అసిస్టెంట్‌గా పని చేసే అవకాశం ఉంటుందని, జర్మనీలో బీ2 గుర్తింపు పరీక్షను క్లియర్ చేసిన అనంతరం రిజిస్టర్డ్ నర్సుగా పదోన్నతి చేయబడుతారని తెలిపారు. జర్మన్ భాషా శిక్షణ ఉచితమని, ఓవర్ టైం మినహాయించి 2,300 నుంచి 2,800 యూరోల కనీస వేతనం ఉం టుందని అన్నారు. వీసా, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ, వన్ వే ఫ్లైట్ టిక్కెట్లను టామ్‌కామ్ ఉచితంగా అందించబడుతాయని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 9 నుంచి 17 వరకు 9908830438 నంబర్లలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 17 వరకు బేగం పేట్‌లోని హోటల్ ది ప్లాజాలో దరఖాస్తులను సమర్పించవచ్చని, సమాచారం కోసం www.tom com. telangana. gov.in లో, టామ్‌కామ్ యాప్‌లో సందర్శించాలి.

పాఠశాలపై విచారణ

సైదాబాద్, జూలై 9 : పాఠశాల తరగతి గదిలో విద్యార్థులను వీడియో తీసిన సంఘటనపై మంగళవారం సైదాబాద్ మండల విద్యాశాఖ అధికారులు, చిల్డ్రన్ రైట్స్ కమిషన్ ప్రతినిధులు, సైదాబాద్ పోలీసులు విచారణ చేపట్టారు. సైదాబాద్ జయనగర్‌లోని సెయింట్ ఆండ్రూస్ పాఠశాలపై విచారణ చేపట్టారు. విద్యార్థులు అల్లరి చేయటంతో వారిని వీడియో తీసి, పేరెంట్స్‌ను అవమాన పర్చేవిధంగా మాట్లాడిన టీచర్‌పై తగిన చర్య తీసుకోవాలని సైదాబాద్ మండల ఉప విద్యాశాఖ అధికారి రాధాకృష్ణకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదుకు చేయటంతో అధికారులు స్పందించారు. ఈ మేరకు మండల ఉప విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, వరప్రసాద్ రెడ్డి, ప్రవీణ్, అకీరుద్దీన్, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, ఎస్ఐ, సిబ్బందితోపాటు చిల్డ్రన్ రైట్స్ కమిషన్ ప్రతినిధులు పాఠశాలకు వెళ్లి టీచర్‌ను విచారించి, విద్యార్థులను వీడియో తీసిన విషయాన్ని